ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట	: 99854 38368
చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు	: 99854 10940
పలమనేరు, కుప్పం, పుంగనూరు	: 97036 18724
మదనపల్లి, పీలేరు, తంబళ్లపల్లి	: 99854 22298
శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు	: 99890 59755



కుప్పం డిగ్రీ కాలేజీ విద్యార్థులతో లోకేశ్



కుప్పంలో నారా లోకేశ్ పాదయాత్ర

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పేరిట చిత్తూరు జిల్లాలో పాదయాత్రను ప్రారంభించి సోమవారంతో రెండేళ్లు పూర్తయింది. అప్పటి జగన్ ప్రభుత్వం సవాలక్ష అడ్డంకుల్ని సృష్టించింది. అడుగడుగునా అక్రమ కేసులతో ఇబ్బందులకు గురిచేసింది. జిల్లాలో కొందరు పోలీసు అధికారులు ఓ అడుగు ముందుకేసి మరింత ఓవరాక్షన్ చేశారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా యువగళం మాత్రం అప్రతిహతంగా ముందుకే సాగింది. ప్రారంభమై రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక కథనమిది.

- చిత్తూరు, ఆంధ్రజ్యోతి

పేటలు గడచీ.. బాటలు నడచీ...

యువగళానికి రెండేళ్లు

కుప్పంలో మొదలై.. అడ్డంకులు, అక్రమ కేసుల నడుమ సాగిన నారా లోకేశ్ పాదయాత్ర

అనుమతులు ఇవ్వడం నుంచే అడ్డంకులు

పాదయాత్రకు రాష్ట్రవ్యాప్తంగా డీజీపీ అనుమతి ఇవ్వకుండా, పాదయాత్ర సాగే ఆయా సబ్ డివిజన్లలో లోకల్ డీఎస్పీల వద్ద అనుమతి తీసుకోవాలని సూచించారు. అలాగే. జాతీయ, రాష్ట్ర రహదారుల్లో బహిరంగ సభలు నిర్వహించకూడదని, రహదారిలో 1/4 స్థలంలో మాత్రమే పాదయాత్ర చేసుకోవాలని, బహిరంగ సభలన్నీ ప్రైవేటు స్థలాల్లో నిర్వహించుకోవాలని.. ఇలా అనేక రకాల ఆంక్షలు విధించారు. 2023 జనవరి 27న కుప్పంలో యువగళం ప్రారంభోత్సవాన్ని కూడా ఆంక్షల మధ్యే జరుపుకోవాల్సి వచ్చింది.

ప్రచార రథాన్ని, మైకును లాగేసి..

ఆంక్షల మధ్య ప్రారంభమైన పాదయాత్రను కూడా సక్రమంగా సాగనివ్వలేదు. పలమనేరులో ప్రచార రథాన్ని, బంగారుపాళ్యంలో మైక్ సెట్ ఉన్న వాహనాన్ని సీజ్ చేశారు. దీంతో లోకేశ్ బంగారుపాళ్యంలో ఓ మిద్దె ఎక్కి ప్రసంగించారు. ఆ తర్వాత స్టూల్ ఎక్కి మాట్లాడటం ప్రారంభించారు. బీఎన్ఆర్‌పేటలో స్టూల్ కూడా లాగేయడంతో ఆయన గుంపులో అలాగే మాట్లాడారు. మాట్లాడే మైకును కూడా తీసుకోవడంతో ఆయన గట్టిగా మాట్లాడి శ్రేణుల్లో ఉత్సాహం నింపేవారు.

అడుగడుగునా అక్రమ కేసులు

కుప్పంలో మొదలైన పాదయాత్ర 34 రోజులపాటు చిత్తూరు, తిరుపతి జిల్లాల పరిధిలో కొనసాగింది. పోలీసులు అడుగడుగునా ఆంక్షలు విధించడం, వాటిని ఉల్లంఘించారంటూ కేసులు నమోదు చేయడంతో.. చిత్తూరు జిల్లాలో 6, తిరుపతి జిల్లాలో 9 కేసులు నమోదయ్యాయి. వీటిలోని ఐదు కేసుల్లో నారా లోకేశ్ పేరుంది.

యువగళం పాదయాత్ర వివరాలు

- **ప్రారంభం:** జనవరి 27న కుప్పం నుంచి
- **జిల్లాలో సాగిన రోజులు:** 20
- **నడిచిన దూరం:** 245.4 కి.మీ
- **బహిరంగ సభలు:** కుప్పం, పలమనేరు, బంగారుపాళ్యం, చిత్తూరు, పాలసముద్రం, పుత్తూరు, పులిచెర్లలో..
- **కేసులు:** మొత్తం 15 (చిత్తూరులో 6,తిరుపతిలో 9)

మైలురాళ్లు

- **100వ కిమీ:** బంగారుపాళ్యంలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు హామీ
- **200వ కి.మీ:** కార్వేటినగరం మండలం కత్తెరపల్లెలో మహిళా డిగ్రీ కాలేజీ ఏర్పాటుకు హామీ
- **అమలు:** బంగారుపాళ్యంలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేశారు. గత ఏడాది సెప్టెంబరు 20న ప్రారంభించారు.

సెల్ఫీ ఛాలెంజ్‌లు

గత టీడీపీ ప్రభుత్వం జిల్లాకు తెచ్చిన పరిశ్రమలు, సంస్థల ఎదుట పాదయాత్ర సమయంలో లోకేశ్ సెల్ఫీలు తీసి ఛాలెంజ్‌లు విసిరేవారు. అలాగే వైసీపీ నాయకుల ఆక్రమణల వద్దా సెల్ఫీలు తీసుకుని ఎండగట్టేవారు. దీంతోపాటు పాదయాత్రలో రోజూ కనీసం వెయ్యిమంది అభిమానులతో సెల్ఫీలు దిగేవారు.



గతేడాది సెప్టెంబరు 20న బంగారుపాళ్యంలో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న లోకేశ్

ఇచ్చిన హామీ నెరవేర్చి

లోకేశ్ తన పాదయాత్రలో ప్రతి వంద కిలోమీటర్ల వద్ద ఓ మైలురాయిని నాటి అక్కడి సమస్య పరిష్కారానికి హామీలిచ్చారు. ఇలా బంగారుపాళ్యంలో వంద కిలోమీటర్ల పాదయాత్ర పూర్తయిన సందర్భంగా డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు, కార్వేటినగరం మండలం కత్తెరపల్లె వద్ద 200 కిలోమీటర్ల యాత్ర సందర్భంగా మహిళా డిగ్రీ కాలేజీ ఏర్పాటుకు హామీలిచ్చారు. ఇందులో తొలి హామీ బంగారుపాళ్యంలో డయాలసిస్ కేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటైన వంద రోజుల్లోనే అమలు చేశారు. ప్రారంభోత్సవానికి గత ఏడాది సెప్టెంబరు 20వ తేదీన స్వయంగా ఆయన హాజరయ్యారు.

ఈ దశాబ్దపు అద్భుత ఘట్టం యువగళం



యువనేత నారా లోకేశ్ రెండేళ్లక్రితం చేపట్టిన యువగళం పాదయాత్ర ఈ దశాబ్దపు అద్భుత ఘట్టం. కుప్పం నుంచి మొదలై 226 రోజులు 3132 కిలోమీటర్ల మేర సాగిన ఈ యాత్రలో నేను భాగస్వామి కావడం సంతోషాన్ని మిగిల్చింది.

- అమరనాథరెడ్డి, పలమనేరు ఎమ్మెల్యే

నేడే చిత్తూరు సంతపేటలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- ఆంధ్రజ్యోతి- ఏబీఎన్ ఆధ్వర్యంలో 'అక్షరం అండగా... పరిష్కారమే అజెండాగా' తొలి సదస్సు
- స్థానిక సమస్యల ప్రస్తావనకు, పరిష్కారానికి వేదిక
- ప్రజలకు, అధికారులకు వారధిగా ఆంధ్రజ్యోతి
- హాజరు కానున్న మేయర్, మున్సిపల్ కమిషనర్



విజయలక్ష్మి కాలనీ

చిత్తూరు అర్బన్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): ప్రజల స్థానిక సమస్యలను అధికార యంత్రాంగానికి నివేదించి, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార వారధిగా ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ రూపకల్పన చేసిన 'అక్షరం అండగా... పరిష్కారమే అజెండాగా' కార్యక్రమం నేడు చిత్తూరులో ప్రారంభం కానుంది. తొలి కార్యక్రమం నగరంలోని సంతపేటలో జరుగుతుంది.విజయలక్ష్మి కాలనీ ప్రాంత సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమం వేదిక కానుంది. ఇందులో ప్రజలకు, ప్రభుత్వ యంత్రాంగానికీ నడుమ ఆంధ్రజ్యోతి వారధిగా నిలవనుంది. సీసీ రోడ్లు, మురుగు కాల్వలు, వీధి దీపాల సమస్యలు వంటివి ఈ సదస్సుకు హాజరయ్యే కార్పొరేషన్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకునే అవకాశముంటుంది.వివాదాలకు, రాజకీయాలకు తావు లేకుండా కేవలం సమస్యలను మాత్రమే ప్రజాప్రతినిధుల, అధికారుల దృష్టికి తీసుకెళ్ళాల్సి వుంటుంది. ఆ ప్రాంత సమస్యలపై ప్రజాప్రతినిధులకు, అధికారులకు సూచనలు చేయాలనుకున్న వారు కూడా ఈ సదస్సును సద్వినియోగం చేసుకోవచ్చు. స్థానికులు తెలియజేసే సమస్యలపై ప్రజాప్రతినిధులు, అధికారులు తమ స్పందనను అప్పటికప్పుడే వెల్లడించే అవకాశముంది.



నేటి ఉదయం సంతపేట హైస్కూల్‌లో

మంగళవారం ఉదయం 11 గంటలకు చిత్తూరు నగరంలోని సంతపేట పీఎన్‌సీ మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో 'అక్షరం అండగా... పరిష్కారమే అజెండాగా' కార్యక్రమంలో భాగంగా సదస్సు ప్రారంభం కానుంది. ఈ సదస్సుకు మేయర్ అముద, కమిషనర్ నరసింహ ప్రసాద్‌తో పాటు పలు శాఖల మున్సిపల్ అధికారులు హాజరు కానున్నారు.తమ సమస్యలను ప్రస్తావించి ప్రజాప్రతినిధుల, అధికారుల దృష్టికి తీసుకెళ్ళే అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా విజయలక్ష్మి కాలనీ ప్రజలను ఆంధ్రజ్యోతి కోరుతోంది.

అపోలో కళాశాలలో కొండ చిలువ

భయాందోళనలో విద్యార్థులు



చిత్తూరు అర్బన్, జనవరి 27(ఆంధ్రజ్యోతి): అపోలో మెడికల్ కళాశాలలో కొండ చిలువ కనపడటంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. డిసెంబరు నెలలో బాలుర హాస్టల్ వద్ద కనిపించిన కొండ చిలువ .. తిరిగి ఆదివారం రాత్రి ఇంజనీరింగు కళాశాల వద్ద కనపడింది. పామును చూసిన విద్యార్థులు సెక్యూరిటీకి సమాచారం ఇవ్వడంతో పాములు పట్టేవారిని రప్పించి కొండ చిలువను పట్టుకుని అటవీ ప్రాంతంలో వదిలేశారు.

కల్లుగీత కార్మికుల నుంచి మద్యం దుకాణాలకు దరఖాస్తుల ఆహ్వానం

5వరకు స్వీకరణ ● 7న లాటరీ ద్వారా దుకాణాల కేటాయింపు



గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేస్తున్న విజయ్ శేఖర్ తదితరులు

చిత్తూరు సిటీ, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): కల్లుగీత కార్మికుల నుంచి 10 మద్యం దుకాణాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తూ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ (డీసీ) విజయ్ శేఖర్ సోమవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో మీడియాకు వివరాలు తెలిపారు. జిల్లాలోని కల్లుగీత కార్మికులకు ఉపకులాల జనాభా ప్రాతిపదికన మద్యం దుకాణాలను కలెక్టర్ కేటాయించారని చెప్పారు. ఈ దుకాణాలకు సోమవారం నుంచి ఫిబ్రవరి ఐదో తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో సమీపంలోని ఎక్సైజ్ స్టేషన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. ఏడో తేదీన ఉదయం 10 గంటలకు చిత్తూరులోని కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలో కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీ ద్వారా పారదర్శంగా దుకాణాలు కేటాయిస్తారని చెప్పారు. ఒక వ్యక్తి ఎన్ని దుకాణాలకైె దరఖాస్తు చేసుకోవచ్చని.. అయితే ఒకే దుకాణం కేటాయిస్తారని స్పష్టం చేశారు. దరఖాస్తు రుసుం రూ.2 లక్షలుగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జిల్లాలో ఈడిగ కులస్తులకు ఏడు మద్యం దుకాణాలు.. గౌడ, గౌండ్ల, గౌడ్ ఉపకులాలకు ఒక్కో దుకాణాన్ని కేటాయించారని గుర్తుచేశారు. చిత్తూరు మునిసిపల్ కార్పొరేషన్, పుంగనూరు, పలమనేరు, నగరి మున్సిపాలిటీ, చిత్తూరు రూరల్, గుడిపల్లె, వి.కోట దుకాణాలను 'ఈడిగ' ఉపకులానికి, పాలసముద్రం దుకాణాన్ని 'గౌడ' ఉపకులానికి, వెదురుకుప్పం దుకాణాన్ని 'గౌడ్' ఉపకులానికి, పెద్ద పంజాణి దుకాణాన్ని 'గౌండ్ల' ఉపకులానికి కేటాయించారు. ఏకులానికి చెందినవారు ఆకులానికి చెందిన దుకాణానికే దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. దరఖాస్తు చేయడానికి ఇటీవల తీసిన రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు, ఓటరు ఐడీ కార్డు / డ్రైవింగ్ లైసెన్సు /పాస్‌పోర్టు/బ్యాంక్ పాస్ బుక్కు/ ఆధార్ కార్డు ఏదైనా గుర్తింపు కార్డు సమర్పించాలని చెప్పారు. ఈఎస్ శ్రీనివాస్, ఏఈఎస్ కృష్ణకిషోర్, సీఐ శ్రీహరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ సంతకం ఫోర్జరీపై సమగ్ర విచారణ

చిత్తూరు రూరల్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు అర్బన్ తహసీల్దార్ కళావతి సంతకం ఫోర్జరీపై తాలూకా పోలీసులు సమగ్ర విచారణకు దిగారు. ఐదు రోజుల కిందట ఆమె సంతకాన్ని ఫోర్జరీ చేశారంటూ తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేసింది. దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు సోమవారంరిజిస్ట్రార్ కార్యాలయంలో విచారణ చేపట్టారు. అక్కడ రిజిస్ట్రేషన్ ఎలా చేస్తారు? ఏయే పత్రాలు అవసరమవుతుంది? ఈఫోర్జరీసంతకాన్ని ఎలా గుర్తించారనే విషయాలపై ఆరా తీసినట్లు సమాచారం. మరో రెండ్రోజుల్లో విచారణ పూర్తిచేసి.. ఈ ఫోర్జరీ ముఠా వివరాలు తెలిపే అవకాశాలు ఉన్నట్లు పోలీసు వర్గాలు చెబుతున్నాయి. ఈ విషయంలో కలెక్టర్, ఎస్పీ సీరియస్‌గా ఉన్నట్లు సమాచారం.

డీకే ఇంటి దొంగలు దొరికారు

చిత్తూరు అర్బన్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): టీటీడీ మాజీ ఛైర్మన్ డీకే ఆదికేశవులుకు చెందిన బెంగళూరులోని ఇంట్లో దొంగతనానికి పాల్పడిన దొంగలను ఒకటో పట్టణ పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ శ్రీనివాసులు తెలిపిన వివరాల మేరకు.. వారం రోజుల కిందట డీకే ఇంట్లో రూ.35 లక్షల విలువైన డైమండ్ నగలను అపహరించుకెళ్లారు. ఈవిషయమై ఆయన కుటుంబీకులు ఎస్పీ మణికంఠను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ కేసును ఒకటో పట్టణ పోలీసులకు అప్పగించారు. వారం రోజులుగా విచారణ చేసిన పోలీసులు సోమవారం జీడీ నెల్లూరుకు చెందిన రామరాజన్, బెంగళూరుకు చెందిన నవీన్, స్వరాజ్‌లను చిత్తూరులో పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.35 లక్షల విలువైన డైమండ్ నగలను రికవరీ చేశారు. నిందితులను రిమాండ్‌కు తరలించారు.

నేరమూ శిక్ష



డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మూడు రోజుల క్రితం చిత్తూరు శివార్లలోని బెంగళూరు బైపాస్‌లో పోలీసులకు దొరికాడీ ట్రక్కు డ్రైవర్. కేసు నమోదు చేసిన ట్రాఫిక్ పోలీసులు ట్రక్కు సీజ్ చేసి చిత్తూరు దర్గా సమీపంలోని ట్రాఫిక్ స్టేషన్ ముందుంచారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను కోర్టు మంగళ, బుధ, గురువారాల్లో మాత్రమే విచారిస్తోంది. దీంతో మూడు రోజులుగా రాజస్థాన్‌కు చెందిన నవీన్‌గుర్జార్ అనే ఈ డ్రైవర్ మరో డ్రైవరుతో కలసి ట్రక్కుపైనే వంట వండుకుని తింటూ అక్కడే కాలం గడుపుతున్నాడు.చిన్న తప్పుకు పెద్ద శిక్షని డ్రైవర్ అంటుంటే..మరోసారి మద్యం సేవించి వాహనం నడపకుండా చూడ్డానికే అని పోలీసులంటున్నారు. - చిత్తూరు, ఆంధ్రజ్యోతి

నకిలీ బంగారు తాకట్టు పెట్టి రూ.2.84 కోట్ల రుణాలు

కనకదుర్గ ఫైనాన్స్‌లో వెలుగుచూసిన ఘరానా మోసం

ఇంటి దొంగలు ఆరుగురితో కలిపి 21మందిపై కేసు

పుంగనూరు, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): నకిలీ బంగారు తాకట్టు పెట్టి రూ.2.84 కోట్ల వరకూ రుణాలు పొందిన ఘటన పుంగనూరులో ఆలస్యంగా వెలుగు చూసింది.సీఐ శ్రీనివాసులు కథనం మేరకు ... పుంగనూరు ఆర్టీసీ బస్టాండు రోడ్డు సమీపంలో వున్న కనకదుర్గ ఫైనాన్స్ శాఖలో బంగారు రుణాలపై గతనెల 16వ తేదీ నుంచి 22వ తేదీ వరకు రికార్డులను ఆడిట్ అధికారులు పరిశీలించారు.ఈ సందర్భంగా 168 రుణాలకు సంబంధించి నకిలీ బంగారం తాకట్టు పెట్టినట్లు గుర్తించారు. ఖాతాదారుల నకిలీ సంతకాలతో పాటు తప్పుడు పత్రాలున్నట్లు గుర్తించి భారీ మోసం జరిగిందని నిర్ధారించారు. ఫైనాన్స్ కార్యాలయంలో 6349.94 గ్రాముల నకిలీ బంగారం ఉందని, దీని ద్వారా రూ.2,84,33,807 రుణాలిచ్చినట్లు తేల్చారు.ఈ నెల 23వ తేదీ కనకదుర్గ ఫైనాన్స్ కార్యాలయంలో జరిగిన అవకతవకలకు సంబంధించి ఆరుగురు ఫైనాన్స్ కంపెనీ అధికారులతో కలిసి 21మందిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫైనాన్స్ జనరల్ మేనేజర్ జె.చంద్రశేఖర రెడ్డి, ఏరియా మేనేజర్ నరసింహులు, ఆడిటర్ ఎస్.రామాంజనేయులు, బ్రాంచ్ మేనేజర్ ఖాజాపీర్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ జి.శ్రావణ్‌కుమార్, క్యాషియర్ సి.జగదీష్ కుట్రపన్ని స్నేహితులు, బంధువులతో కలిసి తప్పుడు పత్రాలు, నకిలీ బంగారుతో రుణాలకు దరఖాస్తు చేయించారు. వీరితో పాటు షబీనా, అబ్దుల్‌గౌస్ బాషా, గులాబ్‌జాన్, బాలచంద్ర, ఈశ్వరాచారి, కళ్యాణ్, సి.కె.నాగరాజు, జి.నవీన్, ఎస్.రామ్‌కళ్యాణ్, కె.శ్రీనివాసులు, పీఎం.సుల్తాన్, జి.ఉమాదేవి, వెంకటరమణాచారి, విశేంద్రన్, శివరంజన్‌లపై పోలీసులకు కనకదుర్గా ఫైనాన్స్ అధికారి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి ద ర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు.కనకదుర్గ ఫైనాన్స్ కంపెనీలో అధికారులే తప్పుడు మార్గంలో డబ్బు సంపాదించాలని ఇలాచేయడంతో పుంగనూరు పరిసర ప్రాంతాల్లో బంగారుపై రుణాలు తీసుకున్న ఖాతాదారులు ఆందోళన చెందుతున్నారు.

బహిరంగ ప్రకటన

ICICI Bank

నమోదిత కార్యాలయం: ICICI బ్యాంక్ టవర్, చక్లీ సర్కిల్ సమీపాన, ఓల్డ్ పద్రా రోడ్, వడోదర - 390007
కార్పొరేట్ కార్యాలయం: ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి - 400051

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన


[illegible] ICICI బ్యాంక్ లిమిటెడ్ (ICICI బ్యాంక్) నుండి పొందిన (సౌకర్యం) [illegible] ఫిబ్రవరి 07, 2025న ఇ-వేలం [illegible] ICICI బ్యాంకుకు [illegible] వేలం -https://gold.samil.in ఆన్‌లైన్‌లో మ.12:30 గం. నుండి మ.3:30 గం. మధ్య నిర్వహించబడుతుంది. [illegible]

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖపేరు : అనంతపురము	
043905017411	[illegible]
043905017420	[illegible]
043905017424	[illegible]
043905017452	[illegible]
043905017462	[illegible]
శాఖపేరు: గుంటూరు పట్నంబజార్	
058905004552	[illegible]
శాఖపేరు: హిందూపురం	
067205006457	[illegible]
శాఖపేరు: కడప	
067405011533	[illegible]
శాఖపేరు : రాజంపేట	
067605010297	[illegible]
067605010312	[illegible]
067605011259	[illegible]
శాఖపేరు : పెద్దాపురం	
067805016351	[illegible]
శాఖపేరు : [illegible]	
069905011589	[illegible]
శాఖపేరు : [illegible]	
070405004151	[illegible]
శాఖపేరు : [illegible]	
130605007928	[illegible]
శాఖపేరు : తుని	
197905012868	[illegible]
శాఖపేరు : చీరాల	
238605001696	[illegible]
శాఖపేరు : [illegible]	
285105001004	[illegible]
శాఖపేరు : అనంతపురం-రాంనగర్	
355105003374	[illegible]
355105003521	[illegible]
355105003546	[illegible]
355105003703	[illegible]
శాఖపేరు : మండపేట	
377805003400	[illegible]
శాఖపేరు : [illegible]	
378005003876	[illegible]
శాఖపేరు : మార్కాపురం	
395105003008	[illegible]
శాఖపేరు : కడప	
395405004068	[illegible]
395405004083	[illegible]
శాఖపేరు : [illegible]	
400105004197	[illegible]
శాఖపేరు : విశాఖపట్నం-సుజాతనగర్	
428205001187	[illegible]
శాఖపేరు : [illegible]	
440205000870	[illegible]
శాఖపేరు : [illegible]	
630905040464	[illegible]
శాఖపేరు : రాజమండ్రి-బొమ్మూరు	
735805000416	[illegible]
శాఖపేరు : నరసన్నపేట	
751905000922	[illegible]
శాఖపేరు : విజయవాడ-భవానీపురం	
773905000311	[illegible]
శాఖపేరు : [illegible]	
782905000374	[illegible]
శాఖపేరు : సిద్దిపేట	
069105022237	[illegible]
శాఖపేరు : [illegible]	
215705007139	[illegible]
శాఖపేరు : బెంగళూరు-[illegible]	
344005001522	[illegible]
శాఖపేరు : హైదరాబాద్-చంపాపేట	
393105001002	[illegible]
శాఖపేరు : హైదరాబాద్-కోకాపేట	
722505000597	[illegible]
శాఖపేరు : [illegible]	
775505000226	[illegible]

తేది:28.01.2025

ప్రదేశం : అనంతపురము, శ్రీసత్యసాయి, తూర్పుగోదావరి, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, విశాఖపట్నం, అనకాపల్లి, బాపట్ల, గుంటూరు, ఎన్టీఆర్, ప్రకాశం, శ్రీకాకుళం, పశ్చిమగోదావరి, అన్నమయ్య, వైఎస్ఆర్, అనంతపురం కల్యదుర్గ్, కోరుట్ల, మెదక్

సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున


రాకెట్‌లోని మొదటి దశ


రెండో దశ


మూడో దశ


మూడు దశల అనుసంధానం అనంతరం శిఖర భాగాన అమర్చిన ఉపగ్రహం



ఇంధన ట్యాంకర్లను అమర్చుతున్న శాస్త్రవేత్తలు


అనుసంధానానికి వాహనంలో విడిభాగాలు తీసుకెళ్తున్న దృశ్యం

ఎగిరేందుకు సిద్ధంగా నావిక్-02

- వందో ఉపగ్రహ ప్రయోగం కావడంతో సర్వత్రా ఆసక్తి
- షార్‌కు చేరుకున్న ఇస్రో చైర్మన్

తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతోంది. పూర్తి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన జీఎస్ఎల్వీ-ఎఫ్ 15 రాకెట్ ద్వారా 2,250 కిలోల బరువు కలిగిన నావిగేషన్ శాటిలైట్ (నావిక్-02)ను ఈనెల 29న ప్రయోగించనుంది. దేశీయ నావిగేషన్ అవసరాలకు దిక్సూచిగా ఇది తోడ్పడనుంది. పీఎస్ఎల్వీ రాకెట్‌ను నాలుగు దశల్లో ప్రయోగిస్తే జీఎస్ఎల్వీని మూడు దశల్లోనే ప్రయోగించనున్నారు. ఇందుకోసం ఇక్కడి శాస్త్రవేత్తలు సర్వం సిద్ధం చేశారు. షార్ నుంచి వందో ప్రయోగం కావడంతో ఈ రాకెట్ ప్రాముఖ్యత సంతరించుకుంది. దీంతో ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ సోమవారం షార్‌కు చేరుకొన్నారు. డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, శాస్త్రవేత్తలతో చర్చించారు. మంగళవారం తెల్లవారుజామున 2.53 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభమవుతుంది. 27.30 గంటల తర్వాత జీఎస్ఎల్వీ-ఎఫ్ 15అంతరిక్షంలోకి దూసుకెళ్లనుంది. - సూళ్లూరుపేట, ఆంధ్రజ్యోతి


నావిక్-02 ఉపగ్రహం


వ్యాబ్ నుంచి ప్రయోగ వేదికకు జీఎస్ఎల్వీ-ఎఫ్ 15 రాకెట్ తరలింపు ఇలా

తాజా ఉపగ్రహ విశేషాలు

- జీఎస్ఎల్వీ-ఎఫ్ 15 రాకెట్ పొడవు 50.9 మీటర్లు
- ఈ ఉపగ్రహం పన్నెండేళ్లపాటు రోదసీలో సేవలందిస్తుంది.
- 420.7 టన్నుల బరువుతో నింగికి బయలు దేరుతుంది.
- మొదటి వెహికల్ అసెంబ్లింగ్ బిల్డింగ్ (వ్యాబ్)లో రాకెట్ మూడు దశల అనుసంధానం పూర్తిచేసి ప్రయోగ వేదికకు తరలించారు.
- శిఖరభాగాన ఉపగ్రహాన్ని పొందికగా అమర్చే ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది.
- బెంగుళూరు కేంద్రం నుంచి వచ్చిన ఉపగ్రహాన్ని క్లీన్‌రూంలో పలు తనిఖీలు నిర్వహించారు.
- హీట్‌షీల్డ్ క్లోజ్ చేసిన విభాగాన్ని రాకెట్ శిఖర భాగంలో అమర్చేందుకు ఎస్ఎస్ఏబీ నుంచి వ్యాబ్‌కు తరలించి అనుసంధానించారు.
- రాకెట్‌కు రెండు స్థాయిల్లో తనిఖీలు చేసి ప్రీ కౌంట్‌డౌన్ రిహార్సల్‌ను కూడా విజయవంతంగా నిర్వహించారు.

పరిశ్రమల స్థాపనకు స్వర్గధామం ఏపీ : అమర్

పలమనేరు, జనవరి 27(ఆంధ్రజ్యోతి): పరిశ్రమల స్థాపనకు రాష్ట్రం నేడు స్వర్గధామంలా మారిందని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి పేర్కొన్నారు.సోమవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి కుంటు పడిందన్నారు. ఐదేళ్లలో రాని పారిశ్రామిక పెట్టుబడులు కేవలం 7నెలల్లో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందని తెలియజేశారు. జగన్ నిర్వాకానికి అంధకారంలోకి వెళ్లిన పారిశ్రామిక రంగానికి కొత్త వెలుగులు తెచ్చేందుకు చంద్రబాబు, మంత్రి లోకేశ్ రేయింబవళ్లు కష్టపడుతున్నారన్నారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారని వివరించారు. 2019లో వైసీపీ వచ్చాక బ్రాండ్ ఏపీగా ఉన్న మనరాష్ట్రాన్ని బిల్డప్ ఏపీగా మూసివేస్తే తిరిగి సన్‌రైజ్ ఏపీగా నేడు చంద్రబాబు మార్చుతున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్రానికి రూ.5లక్షల కోట్లకు పైగా పెట్టుబడులతో సుమారు 50 కంపెనీలు వచ్చాయని తద్వారా 40 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయని పేర్కొన్నారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి



రొంపిచెర్ల, జనవరి 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని బొమ్మయ్యగారిపల్లె పంచాయతీ నగిరికి చెందిన రైతు కోటకొండ కుమారరాజ (62) విద్యుత్‌షాక్‌తో మృతి చెందాడు. ఎస్‌ఐ సుబ్బారెడ్డి కథనం మేరకు.. కుమారరాజ సోమవారం పొలం వద్ద కరెంట్ షాక్‌కు గురయ్యాడు. కుటుంబ సభ్యులు పీలేరు ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

ఇంజనీరింగ్ అసిస్టెంట్ అదృశ్యం




రామకుప్పం, జనవరి 27(ఆంధ్రజ్యోతి): రామకుప్పం మండలం ఉస్సిగానిపల్లె పంచాయతీ ఇంజినీరింగ్ అసిస్టెంట్ సుకుమార్ ఏడు రోజులుగా కన్పించడంలేదు. ఎస్‌ఐ వెంకటమోహన్ కథనం మేరకు.. మదనపల్లెకు చెందిన సుకుమార్ ఈనెల 20 తేదీ నుంచి కనిపించడంలేదు. మొబైల్ కూడా స్విచ్ ఆఫ్ వస్తోంది.దీంతో అతని భార్య యశోద సోమవారం రామకుప్పం పోలీసులను ఆశ్రయించగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పంటలను ధ్వంసం చేసిన ఒంటరి ఏనుగు


ధ్వంసమైన వక్క చెట్లు

కల్లూరు, జనవరి 27(ఆంధ్రజ్యోతి): పులిచెర్ల మండలం దేవళంపేట పంచాయతీ కుమ్మరిపల్లి వద్ద ఆదివారం రాత్రి ఒంటరి ఏనుగు కొబ్బరి, మామిడి, వక్క తదితర పంటలను ధ్వంసం చేసింది. వారంరోజుల క్రితం మండలంలోకి ప్రవేశించిన ఒంటరి ఏనుగుపాళెం పంచాయతీ సరిహద్దులోని అటవీప్రాంతంలో ఉన్న చింతలవంక, సూరప్పచెరువు వద్ద తిష్ట వేసింది. రాత్రి వేళ పంటలను ధ్వంసం చేస్తూ పగలు అడవిలోకి చేరుకుంటోంది. ఆదివారం రాత్రి కుమ్మరిపల్లిలోని రైతు ధర్మేంద్ర మామిడితోటలోకి ప్రవేశించిన ఏనుగు 12 కొబ్బరిచెట్లు, 8 మామిడిచెట్లు, 2 వక్కచెట్లను ధ్వంసం చేసింది. మామిడితోట కంచెకు ఏర్పాటుచేసిన రాతికూసాలను విరిచేసింది. ఇదేగ్రామంలోని రైతు యోగానంద్‌కు చెందిన జొన్నపంటను తొక్కి నాశనం చేసింది.


సత్యనారాయణ రూపొందించిన జాతీయ జెండా

ఒకే వస్త్రంపై ఒకే దారంతో అతిపెద్ద జెండా

తయారీదారుకు రూ.5వేల పింఛన్: రామచంద్రయాదవ్


సత్యనారాయణను సత్కరిస్తున్న రామచంద్రయాదవ్

పుంగనూరు, జనవరి 27(ఆంధ్రజ్యోతి): కుట్లు, అతుకులు లేకుండా ఒకే వస్త్రంపై ఒకే దారంతో 12 అడుగుల పొడవు, ఎనిమిది అడుగుల వెడల్పుతో జాతీయ జెండాను రూపొందించిన పశ్చిమగోదావరి జిల్లా అచంట నియోజకవర్గం వేమవరం గ్రామానికి చెందిన ఆర్.సత్యనారాయణను బీసీవై పార్టీ అధినేత రామచంద్రయాదవ్ సత్కరించారు. సొంత ఇంటిని అమ్ముకుని నాలుగేళ్లపాటు శ్రమించి రూ.6.50 లక్షల వ్యయంతో జెండాను రూపొందించిన సత్యనారాయణకు ప్రతినెలా రూ.5వేలు పింఛన్ ఇస్తానని వెల్లడించారు.

నిందితుడే దాడి చేసినా రక్షణ కల్పించరా?

- పుంగనూరు స్టేషన్ ఎదుట బాధిత కుటుంబం నిరసన

పుంగనూరు, జనవరి27(ఆంధ్రజ్యోతి): ఏడు నెలల క్రితం తమ బిడ్డపై అత్యాచారానికి ప్రయత్నించిన వ్యక్తి తమపై దాడికి పాల్పడినా పోలీసులు న్యాయం చేయడంలేదని ఓ కుటుంబం సోమవారం పుంగనూరు స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేసింది. బాధితురాలి తండ్రి మాట్లాడుతూ తనపైనే ఫిర్యాదు చేస్తారా అంటూ మద్యం మత్తులో అత్యాచారానికి ప్రయత్నించిన వ్యక్తి కొట్టడంతో చెవ్వు, కన్ను వద్ద తనకు గాయాలయ్యాయన్నారు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా పోక్సో చట్టం కింద గతేడాది మే 20వ తేదీ కేసు నమోదు చేశారు కానీ ఇంత వరకు అరెస్ట్ చేయలేదన్నారు.దీంతో అతడు తరచూ బెదిరించడం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.త్వరలోనే నిందితుని అరెస్ట్ చేస్తామని పోలీసులు హామీ ఇచ్చాక వారు నిరసన విరమించారు.

దారి లేకుండా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

- అధికారులకు బాధితుల మొర
- కలెక్టరేట్‌లో జరిగిన పీజీఆర్ఎస్‌కు 331 అర్జీలు

చిత్తూరు అర్బన్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): పొలాల్లోకి వెళ్లడానికి దారి లేకుండా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు బాధితులు మొర పెట్టుకున్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలువురు బాధితులు అర్జీలు అందజేశారు. బండిబాటగా సర్వే నెంబరు 25లోని భూమిలో గుంతల తవ్వి పొలాలకు వెళ్లడానికి దారి లేకుండా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని గుడిపాల మండలం చిత్తపార గ్రామస్తులు కోరారు. అలాగే తమ పొలాలకు వెళ్లే దారిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని సోమల మండలం సోమల గ్రామానికి చెందిన రైతులు కూడా విజ్ఞప్తి చేశారు. బాధితుల నుంచి అర్జీలను జేసీ విద్యాధరి, అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ, ఇతర అధికారులు స్వీకరించారు. మొత్తం 331 అర్జీలు వచ్చాయి. వీటిల్లో.. రెవెన్యూ శాఖకు 255, పోలీసు 7, పంచాయతీరాజ్ 3, పశుసంవర్థక శాఖ 7, డ్వామా 4, డీఆర్‌డీఏ 14, డీఈవో 3, డీఎస్‌వో 3, హౌసింగ్ 3, మిగిలిన శాఖలకు 32 అర్జీలు అందాయి.

ప్రధాన సమస్యలు ఇలా..


కలెక్టరేట్‌కు వచ్చిన బరిణేపల్లె గ్రామస్తులు

సర్వే నెంబరు 332లో 3.31 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని పుంగనూరు మండలం మిట్టచింతవారిపల్లెకు చెందిన బరిణేపల్లె గ్రామస్తులు తెలిపారు. ఈ భూమిలో కాటమరాజు గుడి కట్టుకుని ఏటా సంక్రాంతి ఉత్సవాలు, పశువుల మేతకు ఉపయోగించుకుంటున్నామని చెప్పారు. ఈ భూమిని కొందరు ఆక్రమించుకుంటున్నారని, అడిగితే తమపై దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

- ఊపిరితిత్తుల జబ్బుతో బాధపడుతున్న తన బిడ్డ లేరిసాకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థికసాయం చేయాలని చిత్తూరు మండలం అనుప్పల్లెకు చెందిన ఓ తల్లి కోరారు. బిడ్డకు అనారోగ్యం కావడంతో వైద్యులకు చూపించామని, డాక్టర్లు ఊపిరితిత్తులకు రంధ్రం పడిందని చెప్పారన్నారు. కూలీ పనులపై ఆధారపడి జీవిస్తున్న తమకు ఆర్థిక స్థోమత లేదన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్‌తోపాటు పింఛను మంజూరు చేయాలని కోరారు.
- ఇంట్లో ఆడవారిపట్ల అమర్యాదగా ప్రవర్తిస్తున్న చెంగల్‌రెడ్డిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని రొంపిచెర్ల మండలం చెంచుమరెడ్డిపల్లె పంచాయతీలోని మూరేవాండ్లపల్లెకు చెందిన చంద్రశేఖర్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డిలు వేర్వేరుగా ఫిర్యాదు చేశారు. రాజకీయ నాయకుల అండతో చెంగల్‌రెడ్డి మద్యం తాగి రోజూ గ్రామంలో ఘర్షణలకు దిగుతున్నాడని చెప్పారు. అంతేకాకుండా తమ పొలాల వద్దకు వెళ్లకుండా అడ్డుకుంటున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.
- అనుభవంలో ఉన్న భూములను ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని చౌడేపల్లె మండలం దిగుపల్లె పంచాయతీలోని మోట్లపల్లె యానాది కాలనీవాసులు కోరారు. సర్వే నెంబరు 256లో మూడు ఎకరాల వ్యవసాయ భూమిని తాతలకాలం నుంచి అనుభవిస్తున్నామన్నారు. ఇపుడు కొండమర్రి గ్రామానికి చెందిన వ్యక్తులు భూమిలోకి రాకుండా అడ్డుకుంటున్నారని తెలిపారు.


బాధితులతో మాట్లాడుతున్న జేసీ విద్యాధరి, అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ

పోలీసు కార్యాలయానికి 47 అర్జీలు


బాధితుల సమస్య తెలుసుకుంటున్న ఎస్పీ మణికంఠ

జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమానికి 47 అర్జీలు వచ్చాయని ఎస్పీ మణికంఠ తెలిపారు. వచ్చిన అర్జీల్లో చీటింగ్‌పై 4, కుటుంబ తగాదాలపై 5, వేధింపులపై 7, ఇంటి తగాదాలపై 2, భూ తగాదాలపై 18, డబ్బు తగాదాలపై 7, ఆస్తి తగాదాలపై 2, దారి సమస్యలపై 2 చొప్పున ఉన్నాయి. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సాయినాథ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడాల తొలగింపు

- కలెక్టర్ ఆదేశాలతో చర్యలు


అక్రమ కట్టడాలను తొలగిస్తున్న ఇన్‌చార్జి తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి

చిత్తూరు రూరల్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాలతో చిత్తూరు ఇన్‌చార్జి తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం తొలగించారు. నగర శివారు ప్రాంతమైన ఇరువారం సమీపంలోని సర్వే నెంబరు 515లో 55.40 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో డీటీసీ కేంద్రానికి 15 ఎకరాలు కేటాయించారు. మిగిలినస్థలంలో గత ప్రభుత్వం జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించేందుకు పరిశీలించింది. ఎన్నికల కోడ్ రావడంతో ఈ ప్రక్రియ ఆగిపోయింది. ఈ స్థలంపై వైసీపీకి చెందిన చోటా నాయకుల కన్నుపడింది. కొందరు ఎన్నికల కోడ్ అమల్లో ఉండగానే రాత్రికి రాత్రే పలు నిర్మాణాలు చేసేశారు. ఈఅక్రమ కట్టడాలపై కలెక్టర్‌కు పలు ఫిర్యాదు అందాయి. ఈక్రమంలో ఆయన ఆదేశాలతో రెవెన్యూఅధికారులు చర్యలు చేపట్టారు. సోమవారం పోలీసుల సాయంతో అక్రమ కట్టడాలనుతొలగించారు. సర్వేయర్ ఖుషేంద్ర, సిబ్బంది భార్గవ్ పాల్గొన్నారు.

1.20 ఎకరాలు పీఆర్ ట్రైనింగ్ సెంటర్‌కు, 50 సెంట్లు ఈఎస్ఐ ఆస్పత్రికి

సర్వే నెంబరు 515లోని ప్రభుత్వ స్థలాన్ని పంచాయతీరాజ్ (పీఆర్)ట్రైనింగ్ సెంటర్‌కు, ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి స్థలం కేటాయించాలని కలెక్టర్‌కు సంబంధిత అధికారులు వినతిపత్రం సమర్పించారు. దీంతో 1.20 ఎకరాలను పీఆర్ ట్రైనింగ్ కేంద్రానికి, 50సెంట్లను ఈఎస్ఐ ఆస్పత్రికి కేటాయించనున్నట్లు ఇన్‌చార్జి తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. కలెక్టర్ ఆదేశాలతో మంగళవారం వీరికి అడ్వాన్స్ పొజిషన్ సర్టిఫికెట్లను అందించనున్నట్లు చెప్పారు.

పీఎంఏవై ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయండి: కలెక్టర్

చిత్తూరు సెంట్రల్, జనవరి 27(ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) కింద జిల్లాలో వివిధ దశల్లో ఉన్న ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గృహ నిర్మాణ పురోగతి, హౌస్ హోల్డ్ మ్యాపింగ్, వేసవిలో తాగునీటి సరఫరా అంశాలపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవో, హౌసింగ్ డీఈ, ఏఈలతో సమీక్షించారు. పీఎంఏవై కింద మంజూరైన 77,366 ఇళ్లలో ఇప్పటివరకు 49,321 పూర్తి కావడం జరిగిందన్నారు. జనవరి ఒకటి నుంచి మార్చి 31వ తేదీవరకు 7,911 ఇండ్ల నిర్మాణాల పూర్తి లక్ష్యమన్నారు. ఇందులో పలు మండలాల్లో 357 ఇండ్లు పూర్తవగా, 6,954 ఇండ్లు రూఫ్ లెవల్, రెంటల్ లెవల్ స్థాయిలో ఉన్నాయన్నారు. హౌస్ హోల్డ్ మ్యాపింగ్ ప్రక్రియ ఫిబ్రవరి 15వ తేదీ లోపు పూర్తి చేయాలన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. హౌసింగ్ ఇన్‌చార్జి పీడీ గోపాల్‌నాయక్, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

అభివృద్ధిని జీర్ణించుకోలేకే వైసీపీ నేతల ఆరోపణలు

- టీడీపీ నేతల ధ్వజం


మీడియాతో మాట్లాడుతున్న పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు సీఆర్ రాజన్ - ఎమ్మెల్యే మురళీమోహన్

చిత్తూరు సిటీ, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధినీ జీర్ణించుకోలేకే వైసీపీ నేతలు ఆరోపణలు చేస్తున్నారని టీడీపీ నాయకులు ధ్వజమెత్తారు. సోమవారం టీడీపీ జిల్లా కార్యాలయంలో చిత్తూరు పార్లమెంటు పార్టీ అధ్యక్షుడు సీఆర్ రాజన్, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్ వేర్వేరుగా మీడియాతో మాట్లాడారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు దావోస్ పర్యటన విజయవంతమైందని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధిని విస్మరించిందని చెప్పారు. మాజీ సీఎం జగన్ రెడ్డి హయాంలో ఎన్ని పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చాయో, ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయో బహిరంగ చర్చకు సిద్ధమా అని వైసీపీ నేతలకు సవాల్ విసిరారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ దావోస్ పర్యటనలో బిల్ గేట్స్ వంటి ప్రముఖ పారిశ్రామికవేత్తలతో సమావేశమై సుమారు రూ.25వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకున్నారని చెప్పారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ఎముకలు కొరికే చలిని సైతం లెక్క చేయకుండా శ్రమించారని ప్రశంసించారు. కూటమి ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ నేతల సహకారంతో రాష్ట్రంలో ఆరు నెలల్లోనే సుమారు రూ.2లక్షల కోట్ల పనులకు శంకుస్థాపనలు చేశారని అన్నారు. విజన్ 2047కు రాష్ట్రాన్ని ఏ విధంగా ఆర్థికంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలో దావోస్‌లో జరిగిన వ్యాపారవేత్తల సదస్సులో చంద్రబాబు, లోకేష్ చేసిన ప్రయత్నాలే నిదర్శనమన్నారు.

'యువగళం'కు రెండేళ్లు

మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ప్రారంభించి నేటికి రెండేళ్లు పూర్తయిందని టీడీపీ నేతలు అన్నారు. ఆయన పాదయాత్రతో ప్రజల్లో చైతన్యం వచ్చిందని చెప్పారు. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ అవార్డు రావడం ఆనందంగా ఉందన్నారు. ఎన్టీఆర్‌కు భారతరత్న అవార్డు ఇవ్వాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్రకుమార్, చుడా చైర్‌పర్సన్ కటారి హేమలత, నేతలు చంద్రప్రకాష్, కోదండయాదవ్, మోహన్‌రాజ్, మేషాక్, వరలక్ష్మి, రాణి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లండి: కడా పీడీ


బోదగుట్టపల్లె గ్రామస్తులతో మాట్లాడుతున్న కడా పీడీ వికాస్ మర్మత్

కుప్పం, జనవరి 27(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా చేయడం ఎంత ముఖ్యమో, ఆ అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లడం కూడా అంతే ముఖ్యమని కడా పీడీ వికాస్ మర్మత్ అన్నారు. కుప్పం మండల సచివాలయంలో ఆయన సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంటదాకా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఆయా అధికారులకు వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం పీడీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ పర్యటన పూర్తిగా విజయవంతమైందన్నారు. పలువురు ప్రముఖ పారిశ్రామిక వేత్తలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చారన్నారు. కుప్పానికి సైతం సుమారు 20-25 పరిశ్రమలు త్వరలోనే రానున్నాయని చెప్పారు. ఈ నెల 6, 7 తేదీలలో జరిగిన ముఖ్యమంత్రి పర్యటనలో అందులో కొన్ని పరిశ్రమల యాజమాన్యాలు కడాతో ఒప్పందాలు కుదుర్చుకున్న విషయాన్ని గుర్తుచేశారు. ప్రతి మూడు నెలలకోసారి ముఖ్యమంత్రి చంద్రబాబు కుప్పం నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్షిస్తారని చెప్పారు. విజన్ డాక్యుమెంట్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో ముఖ్యమంత్రికి హామీ ఇచ్చిన అభివృద్ధి పనులలో కొన్నింటిని చేయగలిగామని, మిగిలిన పనులలో వేగం చూపాలని ఆదేశించారు. పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ పనులు చురుగ్గా సాగుతున్నా యని, మిగిలిన ప్రభుత్వ శాఖలు కూడా పనుల్లో వేగం చూపాలన్నారు. క్షేత్ర స్థాయిలో వీలుకాని సమస్యలను తనకు నివేదిస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి - 9703618708, 9030367786
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

RENT
తుమ్మలగుంట బైపాస్ 60 అడుగుల రోడ్డుకు, తుడ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఎదురుగా కమర్షియల్ క గ్రౌండ్ ఫ్లోర్ (కార్పెట్ ఏరియా 1400 Sft), ఫస్ట్ ఫ్లోర్ (1800Sft) అద్దెకివ్వబడును. Contact : 9849307333.
AJT-4941

WANTED
మీరు 10th క్లాస్ పాస్ అయి ఉన్నారా! అయితే LIC బీమాసఖీ (జీతం + కమీషన్) కొరకు సంప్రదించండి. AKCS రెడ్డి, LIC of India, Tirupati. 90599 19948.
AJT - 4950

RENT
Rental For Commerical 2844 Sft 1st Floor, Above Union Bank of India. 1-5-513, Balaji Colony, Tirupati, Cont: 97040 50222, 97039 36169
AJT-4938

PLOTS FOR SALE
తిరుపతి లో తాజ్ హోటల్ ఎదురుగ బెంగుళూరు హైవేకి ఆనుకొని అపార్ట్‌మెంట్లు మరియు IIT దగ్గర 6 లక్షలకే ఫైనల్ అప్రూవ్ ప్లాట్లు కలవు. రెడీ టు ఆక్యుపై. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్ : 95027 74175 / 74162 11984
AJT - 4947

బాడుగకు కావలెను
మెటీరియల్ సప్లై చేయుటకు కంటైనర్ మరియు A/C కంటైనర్ వాహనములు బాడుగకు కావలెను. ఏజంట్స్ కావలెను. సంప్ర: 72048 24313
AJT-4557

పోలీస్/ SSC-GD/ RRB-D
పోలీస్ మెయిన్స్ క్లాసులు ప్రారంభమైనవి. రైల్వేలో 32,468 గ్రూప్-డి ఉద్యోగాలు కలవు. అ:10th Pass, వ:18-41, స్టార్ కోచింగ్ సెంటర్, సి.పి కాంప్లెక్స్ వెనుక, నంద్యాల. సెల్: 87908 44959 (SINCE 1999)
AJL- 229446

WANTED
MBBS, MD, MS, Gynecology, Orthopedic Surgeon Doctors, ANM, GNM, B.Sc., Nursing Job, OT & EMD, Anaesthecia Technicians vacancy in kuppam. Cont. : 7702478109.
AJT-4952

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర: 7382114647
AJA- 224890

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



కుప్పం, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా ఈడిగ కులస్తులకు 10 మద్యం దుకాణాలను కేటాయించినందుకు ఆ కులస్తులు కుప్పంలో సోమవారం సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈడిగ కులస్తుల సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు సుధాకర్, నాయకుడు నారాయణ గౌడ్‌లు మాట్లాడుతూ తాము చంద్రబాబుకు రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఈడిగ కుల సంఘం నాయకులు నాగేంద్రప్రసాద్, వెంకటేశ్, త్యాగరాజు, మురళి, లోకనాథం పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు సత్కారం



కుప్పం, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): కుప్పం పురపాలక సంఘంలో చేసిన సేవలకు గాను గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ సుమిత్ కుమార్ నుంచి ప్రశంసాపత్రం పొందిన మున్సిపల్ కమిషనర్ వి.శ్రీనివాసరావును సోమవారం పలువురు అభినందించారు. టీడీపీ మున్సిపల్ అధ్యక్షుడు రాజ్‌కుమార్, ఫ్లోర్ లీడర్ జిమ్ దాముతోపాటు ఇంకా పలువురు కౌన్సిలర్లు, పుర ప్రముఖులు ఆయకు శాలువ కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు పి.గోపీనాథ్, మాజీ ఎంపీటీసీ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అంకితభావం అవసరం



ఏడీఈ నరేంద్రను సన్మానిస్తున్న అధికారులు

సోమల, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): అంకిత భావంతో విధులు నిర్వహిస్తే గుర్తింపు వస్తుందని పుంగనూరు ట్రాన్స్ కో డీఈ శ్రీనివాసమూర్తి అన్నారు. సోమవారం సోమల పరిధి లోని సబ్‌స్టేషన్ల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ పురస్కారం అందుకున్న సదుం ఏడీఈ నరేంద్రను ఘనంగా సన్మానించారు. అనంతరం సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ వినియోగం, కలెక్షన్లు, అదనపు లోడుపై సిబ్బందితో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఈ మహేంద్రరెడ్డి, ఎల్‌ఐలు చిన్నప్పరెడ్డి, సుబ్బారెడ్డి, లైన్‌మెన్ల విష్ణువర్ధన్ రెడ్డి, పురుషోత్తం, నవీన్ రాయల్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

భూతగాదా..మామిడి చెట్ల నరికివేత



రొంపిచెర్ల, జనవరి27 (ఆంధ్రజ్యోతి) మండలంలోని బండకిందపల్లె గ్రామం దళితవాడకు చెందిన జి.రవి పొలంలోని 40 మామిడి చెట్లను ఎక్స్‌కవేటర్‌తో తొలగించి కొడవళ్లతో నరిచేశారు. బాధితుడి కథనం మేరకు.. గ్రామానికి చెందిన రవి 15 సంవత్సరాల క్రితం మామిడి మొక్కలు నాటాడు. దోవల ప్రశాంత్‌కు, రవికి భూ తగాదాలు ఉన్నాయి. ఈ క్రమంలో ప్రశాంత్ రవికి చెందిన మామిడి చెట్లను నరికి వేయించాడు. ఎస్‌ఐ సుబ్బారెడ్డి ఆ పొలాన్ని పరిశీలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ప్రశాంత్ కుటుంబసభ్యులైన అనంతమ్మ, రాజన్న, రామక్కపై కేసు నమోదు చేశారు.

పాడిపరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వ కృషి



పశువైద్యశిబిరం ప్రారంభోత్సవంలో కూటమి నేతలు

రామకుప్పం, జనవరి 27: రాష్ట్రంలో పారిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని జనసేన మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు హరీష్, భాస్కర్, టీడీపీ యూనిట్ ఇన్‌చార్జి వెంకటరమణలు తెలిపారు. సోమవారం పశు వెద్యాధికారి వెంకటేశ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కెంపసముద్రంలో నిర్వహించిన పశువైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడిరైతులకు అండగా ఉండాలన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం విరివిగా గోకులం షెడ్లను మంజూరు చేస్తోందన్నారు. టీడీపీ నాయకులు సురేష్, వెంకటరమణ, జనసేన నాయకులు షహీన్‌షా, మహేష్ పాల్గొన్నారు.

టీడీపీ, బాలకృష్ణ అభిమానుల సంబరాలు



కేక కట్ చేసిన అభిమానులు

పుంగనూరు, జనవరి 27(ఆంధ్రజ్యోతి): సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ రావడంతో పుంగనూరులో టీడీపీ, బాలకృష్ణ అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. సోమవారం స్థానిక ఎన్టీఆర్ సర్కిల్లో పుంగనూరు నియోజకవర్గ బాలకృష్ణ అభిమాన సంఘ అధ్యక్షుడు అప్పిరెడ్డి యాదవ్, మోహన్‌రెడ్డి తదితరులు ఎన్టీఆర్, మాజీ ఎంపీ రామకృష్ణారెడ్డిల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సినీరంగానికి బాలకృష్ణ విశేష సేవలందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకుడు అంజిరెడ్డి, నాయకులు సుబ్రహ్మణ్యంరాజు, సమీపతి యాదవ్, గంగాధర్, నరసింహులు యాదవ్, గంగులప్ప, ఆనంద్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

సారా విక్రేత అరెస్టు

బైరెడ్డిపల్లె, జనవరి 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని జంగాలఅగ్రహారం గ్రామ సమీపంలో సోమవారం సారా విక్రయిస్తున్న అదే గ్రామానికి చెందిన పట్టాభిని ఎస్‌ఐ పరశురాముడు అరెస్టు చేశారు. అతడి నుంచి పది లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ సారా తయారు చేసినా విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా సారా విక్రయిస్తున్నట్లు తెలిస్తే ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే జూదాలకు పాల్పడితే కేసులు తప్పవని స్పష్టం చేశారు.

ఎస్పీడీసీఎల్ ఏఈగా ఉమామహేశ్వరరావు



పుంగనూరు రూరల్, జనవరి 27(ఆంధ్రజ్యోతి): పుంగనూరు ఎస్పీడీసీఎల్ ఏఈగా ఉమా మహేశ్వరరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పలువురు సిబ్బంది ఆయన్ను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పుంగనూరు డీఈ కార్యాలయంలో కమర్షియల్ సెక్షన్ జేఈగా పనిచేస్తూ పదోన్నతిపె ఏఈగా నియమితులైనట్లు తెలిపారు. డీఈ శ్రీనివాసమూర్తి, ఏడీఈ పి.శ్రీనివాసులును మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రజలకు విద్యుత్ సమస్యలు లేకుండా సిబ్బంది సహకారంతో మెరుగైన సేవలు అందిస్తానని చెప్పారు.

సారా స్వాధీనం.. ఒకరి అరెస్టు

సోమల, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నంజంపేట దళితవాడలో సారా విక్రయిస్తున్న శ్రీనివాసులును సోమవారం అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి పది లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. అలాగే చిన్నఉప్పరపల్లె, గాంధీనగర్ పరిధిలో పలుచోట్ల సారా ఊటలను ధ్వంసం చేశారు. ఎస్‌ఐ శివశంకర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వడ్డెర సంఘం అధ్యక్షుడిగా వెంకటరమణ



చౌడేపల్లె, జనవరి 27(ఆంధ్రజ్యోతి): వడ్డెర సంఘం మండలాధ్యక్షులుగా గడ్డంవారిపల్లెకు చెందిన మాజీ ఎంపీటీసీ వెంకటరమణను ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పుంగనూరులో జరిగిన వడ్డెర సమావేశంలో ఎన్నుకున్నట్లు తెలిపారు.

ఓం శక్తి ఆలయంలో అన్నదానం



కల్లూరు, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): పులిచెర్ల మండలం కల్లూరు దాసరిగూడెంలోని ఓంశక్తి అమ్మవారి ఆలయంలో సోమవారం పెద్దఎత్తున అన్నదానం చేశారు. ఆలయంలో ఉదయం అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేకపూజలు నిర్వహించారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

సోమల, జనవరి 27(ఆంధ్రజ్యోతి): వివిధ సమస్యలపై రైతుల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సోమల తహసీల్దార్ బెన్నురాజ్ తెలిపారు. సోమవారం తహసీలాకదర్ కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదికలో పలు భూవివాదాలు సమస్యలపై వినతులు అందాయి. భూములను పరిశీలించి అర్హులైన వారికి న్యాయం చేస్తామన్నారు. పెద్దఉప్పరపల్లె, ఆవులపల్లె గ్రామాల్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలని వినతులు అందజేశారు. అనంతరం వీఆర్వోలతో సమావేశం నిర్వహించి అందిన వినతులపై సమీక్షించారు.

బాలకృష్ణకు పద్మభూషణ్‌పై హర్షం

సోమల, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ పురస్కారం రావడం అభినందనీయమని బాలకృష్ణ అభిమాన సంఘం మండల అధ్యక్షుడు వైవీ సుబ్బయ్య శెట్టి అన్నారు. బాలకృష్ణకు అవార్డు రావడంపై సోమవారం స్థానిక వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు అందజేశారు. టీడీపీ నాయకులు రెడ్డి పార్థసారధి, పీ.వీ. శివశంకర్, మహేంద్రబాబు, చాణక్య పాల్గొన్నారు.

అభాగ్యులకు చొక్కాల వితరణ



పలమనేరు, జనవరి27 (ఆంధ్రజ్యోతి) : పలమనేరులో చలితీవ్రతతో ఇబ్బంది పడుతున్న అభాగ్యులకు సోమవారం స్థానిక సామాజిక కార్యకర్త మధుమోహన్ రావు చొక్కాలను వితరణగా అందజేశారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు, ఆలయాల వద్ద ఉన్న అభాగ్యులను గుర్తించి వారికి స్వయంగా షర్టులు వేశారు.

సంచార జాతులను ఆదుకోవాలి

రామకుప్పం, జనవరి 27(ఆంధ్రజ్యోతి): సంచార జాతులకు చెందిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని సంచార జాతుల సంఘం రామకుప్పం మండల అధ్యక్షుడు చలపతి ఆధ్వర్యంలో సంఘం నేతలు సోమవారం తహసీల్దారు బాబు, ఎంపీడీవో మురళీధర్‌రెడ్డిలకు వినతిపత్రాలు అందజేశారు. కులాల వారీగా సమగ్ర సర్వే చేయించి ప్రభుత్వానికి నివేదించాలని కోరారు. వంద యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం వర్తింపజేయాలని, ఇళ్లు లేని వారికి ఇళ్ల స్థలాలిచ్చి, పక్కా ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. సంఘం నాయకులు సుబ్రీ, నాగరాజు, రమేష్, రాజప్ప, బయప్ప పాల్గొన్నారు.

108లోనే ప్రసవం.. తల్లీబిడ్డా క్షేమం



చౌడేపల్లె, జనవరి27(ఆంధ్రజ్యోతి): 108 వాహనంలోనే ఓ గర్భిణి ప్రసవించింది. ఈ ఘటన చౌడేపల్లె మండలంలో జరిగింది. సోమవారం మండలంలోని పీఎల్ కొత్తూరుకు చెందిన గంగాధర్ భార్య శోభారాణికి పురిటి నొప్పులు రావడంతో కుటుంబసభ్యులు 108లో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో నొప్పులు ఎక్కువయ్యాయి. 108 సిబ్బంది గణేష్ ఆమెకు కాన్పు చేశారు. ఆమె పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. తర్వాత మదనపల్లె ఆస్పత్రికి తరలించారు. తల్లీబిడ్డా క్షేమంగా ఉన్నారు.

చంద్రబాబు పాలనలో సన్‌రైజ్ ఏపీ : టీడీపీ



విలేకరులతో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

కుప్పం, జనవరి 27 (ఆంధ్ర జ్యోతి): చంద్రబాబు పాలనలో సన్‌రైజ్ ఏపీగా రాష్ట్రం మారబోతోందని పలువురు టీడీపీ నాయకులు పేర్కొన్నారు. 2019లో బ్రాండ్ ఏపీగా ఉన్న మన రాష్ట్రాన్ని జగన్ బిల్డప్ ఏపీగా మారిస్తే, నేడు అధికారంలోకి వచ్చిన చంద్రబాబు తిరిగి సన్‌రైజ్ ఏపీగా మార్చడానికి తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు. కుప్పంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, సీఎం వ్యక్తిగత కార్యదర్శి పి.మనోహర్, టీడీపీ నియోజకవర్గ విస్తరణ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ బీఆర్.సురేశ్‌బాబు మాట్లాడారు. దావోస్ పర్యటన ద్వారా పరిశ్రమలను తీసుకొచ్చే క్రమంలో ఆయన సాధించిన విజయం ప్రజలదని పేర్కొన్నారు. మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్, టాటా ఛైర్మన్ చంద్ర శేఖరన్ వంటి ప్రపంచ దిగ్గజాలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావడం శుభపరిణామమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్‌ల విజన్‌కు, అమలు చేస్తున్న విధానాలకు ఆకర్షితులైన పారిశ్రామికవేత్తలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి క్యూ కడుతున్నారని, తద్వారా ఏకంగా 20 లక్షల ఉద్యోగాల కల్పన రాబోయే కాలంలో జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు వీజీ.ప్రతాప్, డాక్టర్ వెంకటేశ్, జిమ్ దాము, వేణుగోపాల్, రాజేంద్ర, నరేశ్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి: చల్లా



చల్లా రామచంద్రారెడ్డిని సన్మానిస్తున్న ఆర్యవైశ్యులు

కల్లూరు, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి చేస్తామని పుంగనూరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి తెలిపారు. పులిచెర్ల మండలం కల్లూరులోని ఆర్యవైశ్యులు సోమవారం చల్లా రామచంద్రారెడ్డి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో సిమెంటు రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆయన్ను తీసుకెళ్లారు. ఈనెల 31వ తేదీన వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో నిర్వహించే ఆత్మార్పణ వేడుకలకు ఆహ్వానించారు. అనంతరం ఆయన్ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లూరులో సిమెంటు రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం పనుల మంజూరుకు చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మురళీధర్‌నాయుడు, పుట్టా అనీల్‌కుమార్, కరుణాకర్‌నాయుడు, అబ్బాస్, ఆర్యవైశ్య సంఘం నాయకులు రాజేష్, మహేష్, విష్ణు, పవన్, శేఖర్, రాజు, నందకుమార్, అరుణ్‌కుమార్, విజయ్‌కుమార్, కిరణ్, వినయ్‌కుమార్, సతీష్, నాగరాజ, నరసింహులు, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

కేఈసీ విద్యార్థులకు జోనల్ స్థాయి అవార్డులు



బహుమతి పొందిన విద్యార్థులతో సునీల్‌రాజ్ తదితరులు

కుప్పం, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): కుప్పంలోని అగస్త్య ఇంటర్నేషనల్ అండ్ శాంసంగ్‌లు సంయుక్తంగా జోనల్ స్థాయిలో నిర్వహించిన అన్వేషణ -2025 ప్రాజెక్ట్ పోటీలలో కుప్పం ఇంజినీరింగ్ కళాశాల బీటెక్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ విదార్థులు పావని, శోభ 'వేస్ట్ వర్త్ 'అనే అంశంపై తయారు చేసిన ప్రాజెక్ట్ రెండవ స్థానంలో నిలిచి రూ.12 వేలు నగదు బహుమతి గెలుచు కుంది. ఇదే విభాగం విద్యార్థులు అబ్దుల్ తౌహిద్, అరుణ్‌లు తయారు చేసిన 'బ్లేడ్ టెక్ ఇన్నోవేషన్' అనే ప్రాఎక్ట్ ఐదో బహు మతి పొందింది. అలాగే అరవింద్, ఆకాశ్ అనే విద్యార్థుల 'ప్రాజెక్ట్ స్మార్ట్ వాచ్, ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ ఆధారంగా ఆర్గానిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ అండ్ ఇన్సెంటివ్ సిస్టమ్', తనూజ, మేఘనల ప్రాజెక్ట్ 'ఎకోస్ఫియర్'లు కూడా బహుమతులు అందుకున్నాయి. జోనల్ స్థాయిలో బహుమతులు అందుకున్న విద్యార్థులందరూ వచ్చే నెలలో రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు ఎంపికయ్యారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాలలో సోమవారం కేఈసీ వైస్ ఛైర్మన్ డాక్టర్ సునీల్‌రాజ్, కార్యదర్శి సాగర్‌రాజ్, ప్రిన్సిపాల్ సుధాకర్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ భాస్కరన్, కె.లోగేశ్, జ్ఞానమూర్తి, ఎ.రవీంద్ర కుమార్ అభినందించారు.

పోటీ పరీక్షల విజయానికి నైపుణ్యమే గీటురాయి

కుప్పం, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే అందుకు సంబంధించిన నైపుణ్యం పెంపొందించు కోవడమే మార్గమని అలెన్ కెరీర్ ఇన్‌స్టిట్యూట్ శిక్షకురాలు డాక్టర్ శ్రీవాణి అన్నారు. కుప్పంలోని ఐఆర్‌ఎం డిగ్రీ కళాశాలలో సోమవారం 'జేఈఈ, నీట్ ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడమెలా' అన్న అంశంపై ఆమె అవగాహన సదస్సు నిర్వహించారు. రానున్న రోజుల్లో ఎస్వీ గ్రూప్ వారి న్యూ వెంచర్ ఇంటర్నేషనల్ పబ్లిక్ స్కూల్ క్యాంపస్‌లో 5-10 తరగతుల విద్యార్థుల అకడమిక్ ప్రతిభను గుర్తించడానికి క్యాట్‌ను నిర్వహిస్తామని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్ అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఆర్‌ఎం కళాశాల ఛైర్మన్ బీఎం.దయానిధి, ప్రిన్సిపాల్ ఆర్.లక్ష్మీదేవి, ఐడీపీఎస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అరుల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవకులకు ప్రశంసాపత్రాలు



కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రం స్వీకరిస్తున్న కుప్పం రూరల్ సీఐ మల్లేశ్ యాదవ్, రెస్కో డీఈ మదన్‌మోహన్, పీఆర్ డీఈ గురవారెడ్డి

కుప్పం, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులను సమర్థంగా నిర్వహించడంతో పంచాయతీరాజ్ కుప్పం డీఈ గురవారెడ్డి కలెక్టర్ సుమిత్‌కుమార్ నుంచి ప్రశంసాపత్రం స్వీకరించారు. అలాగే రెస్కో డీఈఈ మదన్ మోహన్, కుప్పం రూరల్ సీఐ మల్లేశ్ యాదవ్‌లు ఉత్తమ సేవలకుగాను కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రాలు స్వీకరించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం స్వీకరించారు.

పెద్దమల్లెలలో పశువులకు వైద్యం

రొంపిచెర్ల, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దమల్లెల పంచాయతీ నడింపల్లెలో సోమవారం పశువులకు డాక్టరు శ్రీధర్ వైద్యం అందించారు. పిడుదుల మందు పిచికారి చేశారు. నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అల్తాఫ్, అరుణ, మోహిత్, నవ్యశ్రీ, రాజేష్, హరిక్రిష్ణ పాల్గొన్నారు.

దివ్యాంగుడికి నిత్యావసరాల వితరణ

రొంపిచెర్ల, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రొంపిచెర్లకు చెందిన మంచానికే పరిమితమైన దివ్యాంగుడు హకీంబాషాకు దివ్యాంగ సంఘం ఉపాధ్యక్షుడు ఇర్షాద్, కూటమి నాయకులు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజాద్ ఖాన్, షేక్ కరీముల్లా, మహమ్మదాలి, ఆనంద రాజు, రామమూర్తి, రహమాన్, హయద్ బాషలు పాల్గొన్నారు.

కాశీవిశ్వేశ్వరుడికి రుద్రాభిషేకం



పుంగనూరు రూరల్, జనవరి27 (ఆంధ్రజ్యోతి): పుంగనూరు కోనేరు వద్ద వెలసిన కాశీవిశ్వేశ్వరస్వామికి మాసశివరాత్రి సందర్భంగా రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. సోమవారం స్వామివారిని అర్చకులు రాము, రామచంద్రస్వాములు ప్రత్యేకంగా అలంకరించి బిల్వార్చన, పుష్పార్చన, అభిషేకాలను భక్తి శ్రద్దలతో నిర్వహించారు. అలాగే ప్రైవేటు బస్టాండు వద్ద వెలసిన భోగనంజుండేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ఏకరుద్రాభిషేకం, తదితర పూజలు జరిగాయి. దక్షిణ కాశీగా వెలసిన నెక్కొంది అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు చేశారు. శైవక్షేత్రాలు, మాసశివరాత్రి సందర్భంగా భక్తులతో కిటకిటలాడాయి.

అంబేద్కర్‌కు నివాళులు

చౌడేపల్లె, జనవరి27(ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగానికి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా సోమవారం 'భారత్ సంవిధాన్ గౌరవ దివస్'ను పురస్కరించుకుని స్థానిక బీజేపీ కార్యాల యంలో రాజ్యాంగ రచయిత డాక్టర్ బీఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజ్యాంగంపై బీజేపీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పుంగనూరు కన్వీనర్ మదన్ మోహన్, బీజేపీ మండలాధ్యక్షులు కడి యాల మనోహర్, కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు గందోడి ప్రవీణ్‌కుమార్, నాయకులు గాలి ప్రవీణ్ కుమార్ నాయుడు, అయూబ్‌ఖాన్, మల్లికారాణి, శేఖర్‌బాబు, కుమ్మరిరెడ్డెప్ప పాల్గొన్నారు.

అన్నీ రెవెన్యూ సమస్యలే



అర్జీలు స్వీకరిస్తున్న ఆర్డీఓ భవాని

పలమనేరు, జనవరి27 (ఆంధ్రజ్యోతి) : పలమనేరు ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అధికంగా రెవెన్యూ సమస్యలపైనే వినతులు అందాయి. దాదాపు 90శాతం భూ సమస్యలే ఉన్నాయి. రెవెన్యూ డివిజన్ పరిధిలోని పలు గ్రామాల నుంచి ప్రజలు విచ్చేసి ఆర్డీవో భవానీకి వినతిపత్రాలు అందజేశారు.

● చౌడేపల్లి మండలం కాగతి పంచాయితీ పొన్నిపెంట గ్రామ సమీపంలోని సర్వే నెంబరు 49లోగల చెరువును మురళీమోహన్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి ఆక్రమించి సాగుచేసుకుంటున్నారని కొందరు గ్రామస్తులు ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. ఆక్రమణ ఫలితంగా తమ పశువులకు గ్రాసం, నీరు అందడం లేదని పేర్కొన్నారు. తమ తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని తెలియ జేశారు. ఆర్డీవో స్పందిస్తూ తహసీల్దార్‌కు ఫోన్ చేశారు. వెంటనే చర్యలు తీసుకుని నివేదిక పంపాలని ఆదేశించారు.

● గడ్దూరు సమీపంలోని తమ 48 సెంట్ల భూమిని సర్వేచేసి హద్దులు చూపాలని బైరెడ్డిపల్లి మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గిరి ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు.

● వేర్వేరు సర్వే నెంబర్లలో 1.56, 0.25, 1.12 ఎకరాలు ఉందని ఆ మేరకు పాసుపుస్తకంలో నమోదైందని అయితే వన్‌బీలో తక్కువ విస్తీర్ణం చూపుతోందని దాన్ని సరిచేయాలని పలమనేరు మండలం పెంగరగుంట పంచాయతీ జంగాలపల్లెకు చెందిన చంద్రరామానాయుడు వినతిపత్రం అందించారు.

● తమకు గంగవరం మండలం పవుపత్తూరు రెవెన్యూ గ్రామం వద్ద 3.40 ఎకరాల భూమి వుందని, ఈ భూమిని పెద్దపంజాణి మండలం శంకర్రాయలపేటకు చెందిన కొందరు ఆక్రమించారని వారి నుంచి తమ భూమిని ఇప్పించాలని పలమనేరుకు చెందిన నయార్ విన్నవించారు.

చలిలోనూ పొలంబాట



సోమల, జనవరి 27(ఆంధ్రజ్యోతి): సోమల మండలంలో ఉదయం 9 గంటలైనా మంచు దుప్పటి తొలగడం లేదు. మంచు ప్రభావంతో చలికి జనం వణికిపోతున్నారు. ఇక పొగమంచు తొలగకపోవడంతో వాహనదారులు లైట్లు వేసుకుని రాకపోకలు సాగిస్తున్నారు. సాయంత్రం ఐదు గంటలకే వాతావరణం చల్లబడిపోతోంది. జనం ఇళ్ల నుంచి బయటరావడానికే వణుకుతున్నారు. అయితే రబీ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు ఆ చలిలోనే పొలంబాట పట్టారు. వరినాట్లకు పొలాలను సిద్ధం చేసుకున్నారు.



కమ్మేసిన పొగమంచు

పాలసముద్రం, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): పాలసముద్రం మండలంలో సోమవారం ఉదయం ఎనిమిది గంటలైన మంచు తెరలు తొలగలేదు. పొగ మంచు కమ్మేయడంతో వాహనాలు నడిపేవారు ఇబ్బంది పడ్డారు.

'యువగళం' హామీలు నెరవేస్తున్న లోకేశ్: తెలుగు యువత

గుడిపాల, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేశ్ యువగళం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేస్తున్నారని తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి గోళ్ల హేమాద్రి నాయుడు అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఇచ్చిన మాట ప్రకారం రూ.వేల కోట్లు మంజూరు చేశారన్నారు. ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో మట్టి రోడ్లు లేకుండా సీసీ రోడ్లు కనబడుతున్నాయన్నారు.

పాడి ఉత్పత్తులపై రైతులకు అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న జేడీ ప్రభాకర్

యాదమరి, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): కీనాటంపల్లె గ్రామంలో సోమవారం పశుసంవర్ధక శాఖ, స్థానిక కిసాన్ యువజన సంఘం ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. జిల్లా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ప్రభాకర్, డీడీ డాక్టర్ ఆరిఫ్ మాట్లాడుతూ.. రైతులకు పాడి ఉత్పత్తులపై అవగాహన కల్పించారు. పశుసంవర్ధకశాఖ ఏడీ డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ సంధ్యారాణి, యువజనసంఘం గౌరవాధ్యక్షుడు, మాజీసర్పంచ్ వల్లేరి హరినాయుడు, అమర్‌నాథ్ నాయుడు, విఠల్, రాజేంద్ర పాల్గొన్నారు.

విజయపురం: మంగళంలో జరిగిన పశు ఆరోగ్య వైద్య శిబిరంలో పశువైద్యాధికారి శివకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

పెనుమూరు: తాటిమాకులపల్లెలో నిర్వహించిన శిబిరంలో పశువైద్యాధికారి సుబ్రహ్మణ్యం, మాజీ జడ్పీటీసీ రుద్రయ్యనాయుడు, మాజీ సర్పంచ్ అశోక్, పరమేశ్వర్‌రెడ్డి, రఘుపతి, మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీరంగరాజపురం: బసివిరెడ్డిపల్లె, డీకే మర్రిపల్లెలో శిబిరాలు జరిగాయి. పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీవిద్య, సిబ్బంది పాల్గొన్నారు.

హిందీ పరీక్షల్లో మంగళపల్లె విద్యార్థుల ప్రతిభ



బంగారుపాళ్యం, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): హిందీ ప్రతిభ పరీక్షల్లో మంగళపల్లె విద్యార్థులు ప్రతిభ చూపారని హెచ్‌ఎం కేఎస్ రాజ్యలక్ష్మి సోమవారం తెలిపారు. ప్రొద్దుటూరుకు చెందిన దశమందం విద్యాసేవాసదన్ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి హిందీ పరీక్షల్లో పునీత్‌సాయి, హేమ ఉత్తమ ప్రతిభ చూపారన్నారు. సిరి, కావ్య బంగారు పతకాలు, చాణక్య, శాంతిప్రియలు వెండిపతకాలు సాధించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులతోపాటు టీచర్ భారతిని గ్రామ సర్పంచ్ కుప్పాల మురళి, ఉపాధ్యాయులు అరుణశివప్రసాద్, సంజీవి, పిళ్లారప్ప, ప్రేమ, మోహన్‌రెడ్డి, శ్రీనివాసులు, ధనశేఖర్‌లతో కలిసి అభినందించారు.

కరియమాణిక్యస్వామి ఆలయంలో రథసప్తమి ఏర్పాట్లపై సమీక్ష

నగరి, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కరియమాణిక్యస్వామి ఆలయంలో రథసప్తమి ఏర్పాట్లపై డిప్యూటీ ఈవో నాగరత్నమ్మ సోమవారం సమీక్షించారు. ఫిబ్రవరి 4వ తేదీన రథసప్తమి సందర్భంగా ఉదయం 8 నుంచి 10 గంటల వరకు స్వామివార్లకు తిరుమంజన సేవ, సాయంత్రం ఐదు నుంచి రాత్రి 8 గంటల వరకు ఆర్జిత కల్యాణోత్సవం నిర్వహిస్తామన్నారు. కల్యాణోత్సవంలో పాల్గొనదలచినవారు రూ.500 ఆలయ అధికారుల వద్ద చెల్లించి, రసీదులు పొందాలన్నారు. ఉభయదారులకు ఆలయం తరఫున ప్రసాదాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రవి, సూపరింటెండెంట్ సోమశేఖర్, ఇన్‌స్పెక్టర్లు రమణ, గుణశేఖర్, దన్వంతరి, రాంప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి దరఖాస్తు చేసుకోండి: కమిషనర్

చిత్తూరు అర్బన్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): సొంత స్థలం కలిగి.. ప్రభుత్వ సబ్సిడీతో ఇల్లు నిర్మించుకోవడానికి అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ నరసింహప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 కింద వార్డు సచివాలయం ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు అక్కడున్న వార్డు అమినిటీ కార్యదర్శిని సంప్రదించాలని ఆ ప్రకటనలో సూచించారు.

ఎప్పుడు కూలిపోతుందో? / నగరిలోని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ కార్యాలయ భవనం పరిస్థితిదీ

నగరి, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): నగరిలోని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ కార్యాలయం భవనం ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి చేరుకుంది. ప్రతి గది పైకప్పు పెచ్చులూడి రాలుతోంది. దీంతో ఇక్కడి సిబ్బంది చేతిపంపులు, కొళాయిల ద్వారా సరఫరా చేసే తాగునీటిని పరీక్షించడానికి కేటాయించిన భవనంలో విధులు నిర్వహిస్తున్నారు. దీంతో నీటి పరీక్షలు, డీఈఈ కార్యాలయం విధులు ఒకే భవనంలో కొనసాగుతుండటంతో సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. ఉన్నతాధికారులు చొరవ చూపి సమస్యను పరిష్కరించాల్సి ఉంది.



శిథిలావస్థకు చేరుకున్న భవనం (ఇన్‌సెట్లో) పెచ్చులూడిన శ్లాబు

ఇన్‌చార్జి తహసీల్దార్ బాధ్యతల స్వీకారం

చిత్తూరు రూరల్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు అర్బన్ ఇన్‌చార్జి తహసీల్దార్‌గా చంద్రశేఖర్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గుడిపాల తహసీల్దార్‌గా పనిచేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డికి చిత్తూరు అర్బన్ తహసీల్దార్‌గా పూర్తి అదనపు బాధ్యతలు ఇస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

వీఎస్ అగ్రహారంలో పశువుల పండగ

ఐరాల, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): నాగమవారండ్లపల్లె పంచాయతీ వీఎస్ అగ్రహారంలో సోమవారం పశువుల పండగను యువకులు ఘనంగా నిర్వహించారు. మండలం నుంచే కాకుండా పీలేరు,సదుం, కల్లూరు తదితర ప్రాంతాల నుంచి పశువులను తెప్పించారు. పశువులను సుందరంగా అలంకరించి.. అల్లెలోకి వదిలారు. వీటిని నిలువరించడానికి యువకులు పోటీపడ్డారు. దీన్ని చూడటానికి పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో జనం తరలివచ్చారు.

అభ్యుదయ రైతుకు అభినందన



హరికృష్ణారెడ్డిని అభినందిస్తున్న కలెక్టర్

పెనుమూరు, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): దాసరాపల్లె గ్రామానికి చెందిన అభ్యుదయ రైతు, ప్రకృతి వ్యవసాయంలో అనేక అవార్డులు గెలుచుకున్న హరికృష్ణారెడ్డిని కలెక్టర్ సుమిత్‌కుమార్ అభినందించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకృతి వ్యసాయ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ స్థాపించి రైతులకు సేవలు చేయడంపై ప్రశంసించారని సోమవారం తెలిపారు.

హెల్మెట్ ధారణతోనే ప్రాణరక్షణ



హెల్మెట్ ధరించి ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

చిత్తూరు సెంట్రల్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): హెల్మెట్ ధారణతోనే ప్రాణరక్షణ అనే నినాదంతో సోమవారం ర్యాంకర్స్ పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులు హెల్మెట్ ధరించగా, కరస్పాండెంట్ రమణారెడ్డి, డైరెక్టర్ జయశ్రీ, రామ్మూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామసభలో వచ్చిన ఫిర్యాదులు పరిష్కరించాలి

పెనుమూరు, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): గ్రామసభలు, రెవెన్యూ సదస్సుల్లో రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని తహసీల్దారు శ్రావణ్‌కుమార్ తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో వీఆర్వోలు, సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. రీసర్వే ప్రారంభమైన నంజరపల్లె గ్రామంలో పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీటీ వాణి పాల్గొన్నారు.

రోగులతో స్నేహభావంతో మెలగాలి



పీహెచ్‌సీలో తనిఖీ చేస్తున్న హనుమంతరావు

గుడిపాల, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): ఆస్పత్రికి వచ్చే రోగులతో స్నేహభావంతో మెలగాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి హనుమంతరావు అన్నారు. సోమవారం గుడిపాల పీహెచ్‌సీని తనిఖీ చేశారు. వ్యాక్సినేషన్ విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. వైద్యాధికారి సంధ్యారాణి, సిబ్బంది అనూష, విజయ, అశోక్, రవి, ఢిల్లీ, వెంకటేష్ పాల్గొన్నారు.

అనాథ శవానికి అంతిమ సంస్కారాలు



చిత్తూరు సిటీ, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): సంతపేట కనకదుర్గమ్మ దేవాలయం సమీపంలో ఆదివారం రాత్రి ఓ యాచకుడు మృతి చెందాడు. అతను అనాథ అని తెలియడంతో సోమవారం మాతృసేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, ఏఆర్ ఏఎస్ఐ కరుణాకరన్ తన సభ్యులతో వెళ్లి అనాథ శవానికి అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు.

వేగంగా పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారం: కమిషనర్

చిత్తూరు అర్బన్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా అందే అర్జీలను వేగంగా పరిష్కరించాలని అధికారులను నగర పాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్ ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించి, బాధితుల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడానికి చర్యలు చేపట్టారు. గతవారం అందిన అర్జీలపై సమీక్షించారు. సోమవారం నాటి కార్యక్రమానికి టిడ్కోకు ఒకటి, ఇంజనీరింగ్‌కు నాలుగు కలిపి మొత్తం ఐదు అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ ప్రసాద్, ఎంఈ వెంకట్రామిరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

ట్రాలీ బ్యాగుల పంపిణీ

వెదురుకుప్పం, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): కార్వేటినగరంలో సోమవారం పాలశీతలీకరణ కేంద్ర పాలమిత్రలతో శ్రీజ కంపెనీ ఏరియా ఆఫీసర్ పి.కుమారరాజా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ట్రాలీ బ్యాగులు, నెయ్యి బాటిళ్లు, మొక్క జొన్న విత్తనాలను పంపిణీ చేశారు. బీఎంసీయూ టెక్నీషియన్ వై.గోపి పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకు ప్రారంభం

వెదురుకుప్పం, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): కార్వేటినగరం మేజర్ పంచాయతీ పద్మ సరస్సు సమీపంలోని గొల్లఇల్లు గ్రామంలో రూ.20.90 లక్షలతో చేపట్టిన తాగునీటి పనులు, వాటర్ ట్యాంకును సోమవారం సర్పంచ్ ధనంజయవర్మ ప్రారంభించారు. స్థానికులు పాల్గొన్నారు.

ప్రదోషకాల పూజలు

వెదురుకుప్పం, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): కార్వేటినగరంలోని శిష్ట సౌందర్య వల్లి సమేత సదాశివేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ప్రదోషకాల పూజలు జరిగాయి. నందీశ్వరుడికి, సదాశివేశ్వరస్వామికి పూజలు చేశాక భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కోదండపాణి మొదలియార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

శరవేగంగా రోడ్డు పనులు

గుడిపాల, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు - వేలూరు రహదారిలోని పానాటూరు వద్ద రోడ్డు పనులు శరవేగంగా సాగుతున్నాయి. దీనిపై ఇటు గ్రామస్తులు, అటు వాహనదారులు హర్షం తెలిపారు.

విద్యార్థికి అభినందన



నగరి, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన జిల్లాస్థాయి చిత్రలేఖనం పోటీల్లో వీసీఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల బైపీసీ విద్యార్థిని ఎస్.ఉమ తృతీయ స్థానాన్ని సాధించారు. ఈ విద్యార్థిని సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ వెంకటాచలపతి అభినందించారు.

ఏపీడబ్ల్యూజేఎఫ్ కార్యవర్గం

చిత్తూరు రూరల్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా ప్రకాశ్, ప్రధాన కార్యదర్శిగా షేక్ సలీమ్, కోశాధికారిగా కృపానందరెడ్డి, గౌరవాధ్యక్షుడిగా గంగాధరం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఎలక్ట్రానిక్ మీడియాకు కూడా..: ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా జయచంద్ర, ప్రధాన కార్యదర్శిగా నీరజాక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కుమార్, ఉపాధ్యక్షులుగా శివశంకర్ రాజు, కృష్ణమూర్తి, సుబ్రహ్మణ్యం, విజయ్, దేవేంద్ర, విజయ్ ఎన్నికయ్యారు.

ప్రేమతరు కార్యక్రమం

చిత్తూరు కల్చరల్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): ఇరువారం ధర్మరాజుల గుడిలో సత్యసాయి సేవా సమితి నిర్వాహకులు సోమవారం ప్రేమతరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో 101 మొక్కలు నాటారు.

గంధోత్సవం

చిత్తూరు కల్చరల్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): వడ్లమండి వీధిలోని దర్గాలో సోమవారం గంధోత్సవాన్ని ముస్లింలు భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. దర్గా మతపెద్ద కరీముల్లా, హుస్సేన్, రఫీ, మొహిస్సేన్, అహ్మద్, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎలక్ట్రీషియన్ డే

నగరి, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఎలక్ట్రీషియన్‌డే ఘనంగా నిర్వహించారు. నగరి ఎలక్ట్రికల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏఎస్ రవి, కార్యదర్శి ప్రభు, ట్రెజరర్ దామోదరం, సభ్యులు కేటీ శ్రీనివాసులు, కేపీ కుమార్ బాషా, ఈశ్వరన్, మురళీ, ఇంద్రయ్య, ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

పందుల పట్టివేత

నగరి, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలో ఎక్కడా పందులు మేపొద్దని కమిషనర్ కృష్ణారెడ్డి ఇచ్చిన గడువు ముగిసింది. దీంతో సోమవారం మున్సిపల్ పరిధిలో సంచరించే పందులను పట్టివేయడం ప్రారంభించారు. విషయం తెలుసుకున్న పెంపకందారులు మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. కొంత గడువు ఇస్తే షనరావృతం కాకుండా చూసుకుంటామని విజ్ఞప్తి చేశారు. దీంతో వారికి మరో ఏడ్రోజుల గడువును కమిషనర్ ఇచ్చారు.

కాణిపాకంలో ఆకట్టుకున్న త్యాగరాజ కచేరి



ఐరాల(కాణిపాకం), జనవరి 27 (ఆంధ్రజ్యోతి): కాణిపాకంలో సోమవారం నిర్వహించిన త్యాగరాజ కచేరి ఆహూతులను ఆకట్టుకుంది. ఆలయ ఆస్థాన మండపంలో నాయీబ్రహ్మణుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా, ఈవో పెంచలకిషోర్ ప్రశంసించారు. వివిధ రాష్ట్రాల కళాకారులు పాల్గొన్నారు. ఏఈవో రవీంద్రబాబు పాల్గొన్నారు.

పింఛన్ల పునఃపరిశీలనపై తనిఖీలు



నేత్ర వైద్యురాలితో మాట్లాడుతున్న డాక్టర్ అరుణ్‌కుమార్

చిత్తూరు రూరల్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రిలో జరుగుతున్న పింఛన్ల పునఃపరిశీలన కార్యక్రమాన్ని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ్‌కుమార్ సోమవారం ఉదయం తనిఖీ చేశారు. క్యాంపునకు వచ్చిన వారికి కుర్చీలు, తాగునీరు ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. రోగుల వద్దకొచ్చి ఏర్పాట్లపై ఆరా తీశారు. వైద్యులతో మాట్లాడి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని సూచించారు.

ఆర్టీసీ బస్సుల రద్దుతో ప్రయాణికుల ఇక్కట్లు

వెదురుకుప్పం, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే బస్సులకు కలెక్షన్లు రావడం లేదని చిత్తూరు రెండో డిపో నుంచి నడుస్తుండిన పలు సర్వీసులను గతంలో ఆర్టీసీ రద్దు చేసింది. దీంతో ప్రయాణికులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. చిత్తూరు నుంచి పెనుమూరు మీదుగా వెదురుకుప్పం, పుత్తూరుకు గతంలో ఉండిన రెండు సర్వీసులు రద్దయ్యాయి. చిత్తూరు నుంచి కార్వేటినగరానికి, పెనుమూరు మీదుగా పులికల్లు-పచ్చికాపల్లం సర్వీసులనూ ఆపేశారు. వీటితోపాటు బెంగళూరుకెళ్లే సర్వీసు ఆగిపోయింది. ఈబస్సు రద్దుతో ఉపాధి పనుల కోసం బెంగళూరు వెళ్లేవారు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వేలూరుకు వెళ్లే సర్వీసునూ రద్దు చేసేశారు. దీనివల్ల వేలూరు సీఎంసీకి వెళ్లేవారికి కష్టాలు తప్పడం లేదు. జీడీనెల్లూరు నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహిస్తున్న ప్రభుత్వ విప్ థామస్ చొరవ చూపి ఈ బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

క్రైం కార్నర్

సారా ఊట ధ్వంసం

నగరి, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): జిల్లా అసిస్టెంట్ కమిషన్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ శ్రీనివాచ్చారి ఆదేశాలతో ఎన్‌ఫోర్స్‌మెంటు సిబ్బంది సోమవారం నగరి సర్కిల్ పరిధిలోని విజయపురం, కేవీపురంలో తనిఖీలు నిర్వహించారు. చివ్వాడ చెరువు చుట్టూ సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 3వేల లీటర్ల సారా ఊటను ధ్వంసం చేశారు. తయారీదారుల కోసం గాలిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ కె.సత్యనారాయణ తెలిపారు. సారా తయారీ, కల్తీ మద్యంపై 14405 నెంబరుకు సమాచారం ఇవ్వాలని కోరారు. సిద్దయ్య, రామచంద్ర, సురేంద్ర, విజయ్, గీతా పాల్గొన్నారు

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

పూతలపట్టు, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు రైల్వే ట్రాక్ పక్కన మృతి చెందాడు. పి.కొత్తకోట సమీపాన గుర్తు తెలియని యువకుడి (22) మృతదేహాన్ని రైల్వే ట్రాక్ పక్కన స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ యువకుడు రైలు నుంచి దూకాడా.. కింద పడి చనిపోయాడా అని తెలియాల్సి ఉంది. పాకాల రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వివాహిత అదృశ్యం

చిత్తూరు అర్బన్, జనవరి 27(ఆంధ్రజ్యోతి): వివాహిత అదృశ్యంపై కేసునమోదైంది. రెండో పట్టణ సీఐ నెట్టికంఠయ్య తెలిపిన వివరాల మేరకు.. సంతపేట చంద్రబోస్ వీధికి చెందిన జమీర్‌బాష భార్య కోహిషాద్(30) ఈనెల 25వ తేదీన ఇంటినుంచి ఖురాన్ శిక్షణకు వెళ్లి తిరిగి రాలేదు. ఇంటినుంచి వెళ్లినపుడు ఆమె గులాబి రంగు నైటీ, నల్లటి బురఖా ధరించి ఉందన్నారు. ఆచూకీ తెలిసినవారు 94910 74517 నెంబరును సమాచారం ఇవ్వాలన్నారు.

